జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 25 సెప్టెంబర్ 2025 పేజీలు : 14



2 లో..

తల్లి పాలు శిశువులకు శ్రేష్ఠకరమైనవి

## పేదలకు అన్ని రకాల వైద్య
# సేవలు అందించాలి

**దేవరకొండ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**దేవరకొండ, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)**

దేవరకొండ ఏరియా ఆసుపత్రిని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, బుధవారం ఆస్పత్రికి వచ్చిన రోగుల ఓపి, ఏఎన్ సీ, శానిటేషన్ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక వివిధ రకాల రిజిస్టర్ ల నిర్వహణను ఆమె పరిశీలించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రకాష్ జిల్లా కలెక్టర్ కు ఆస్పత్రి పని తీరును వివరించారు . అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్డీవో కార్యాలయ నూతన భవన నిర్మాణానికి గాను డిండి రోడ్ లో స్థలాన్ని పరిశీలించారు దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్,దేవరకొండ ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ రవి ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ ,తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో డేనియల్, తదితరులు పాల్గొన్నారు



## జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ఠ నిఘా

2 లో..

మీ కాలనీల్లో సీసీటీవీ కెమెరాలు ఎంతో ముఖ్యం
అనుమానిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలి
జిల్లా ఎస్పి శరత్

## హెచ్ఎండిఏ పరిధిలో చెరువుల కబ్జాలపై సమీక్ష సమావేశం

**కలెక్టర్ హనుమంతరావు**


2 లో..

## తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగా బతుకమ్మ సంబరాలు

**జిల్లాలోని అన్ని పర్యాటక కేంద్రాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

బతుకమ్మ సంబరాలలో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు.


2 లో..

# తల్లి పాలు శిశువులకు శ్రేష్ఠ కరమైనవి

### జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి



సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)

:బుధవారం పోషణ మాసం-2025 లో భాగంగా సూర్యాపేట పట్టణం 60 ఫీట్ రోడ్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లి పాల అవగాహన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే తల్లి పాలను శిశువుకు ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని,తల్లి పాలలో ఉన్న పోషకాలు శిశు వు శారీరక,మానసిక వికాసానికి తోడ్పడతాయని,చిరుధాన్యాల ద్వారా తయారురు చేసిన పౌష్టికాహారం అందించాలన్నారు. తదుపరి గర్భిణీ లకు శ్రీమంతం,పిల్లలకు అన్నప్రాసన, అక్షర బ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిడిపిఓ లు కిరణ్మయి,సుబ్బలక్ష్మి,మహిళా సాధికారత కో ఆర్డినేటర్ చైతన్య, సూపర్ వైజర్లు,అంగన్వాడీ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ పరిధిలో చెరువుల కబ్జాలపై సమీక్ష సమావేశం

### కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి)

జిల్లాలో హెచ్ఎం డి ఏ పరిధిలో ఉన్న చెరువులు కబ్జా లపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు. హెచ్ ఎం డి ఏ పరిధిలో ఎన్ని చెరువులు ఉన్నాయని, అన్ని చెరువులకి బఫర్ జోన్లు ఉన్నాయా, చెరువులు ఏమైనా కబ్జా కి గుర్యయ్యాయ అని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. అన్ని చెరువులు ఒకసారి సర్వే చేసి బఫర్ జోన్ లో ప్లేస్ కబ్జా చేసి ఏమైనా కట్టడాలు చేశారా వాటిని గుర్తించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకి జిల్లాలో కొన్ని చెరువులు నిండి బఫర్ జోన్ లు కట్టడాలు కట్టడంతో ఇండ్లల్లోకి నీళ్లు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. అలాంటి వాటిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. హెచ్ ఎం డి ఏ పరిధిలో చిన్న చిన్న కుంటలు కబ్జా చేసి లేఅవుట్ల చేస్తున్నారని అలాంటి వాటిని మళ్లీ పరిశీలించి చర్యలు తీసుకోవాలి సంబంధిత అధికారులను కోరారు. ఈ సీజన్ లో అన్ని చెరువులు , కుంటలు నిండుగా ఉన్నాయని కాబట్టి ఒకసారి ఎఫ్టీఎల్ పరిధిలో సర్వే చేపట్టి కబ్జా గురైన వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక గా బతుకమ్మ సంబరాలు

### జిల్లాలోని అన్ని పర్యాటక కేంద్రాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాగార్జునసా సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)

బతుకమ్మ సంబరాలలో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు అని కలెక్టర్ అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తుంది ఈ నిర్వహణలో భాగంగా,జిల్లాలలోని ఆయా పర్యాటక ప్రాంతాలలో ఒక రోజు బతుకమ్మను ప్రత్యేకంగా నిర్వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం నాగార్జునసాగర్ బుద్ధవనంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది,అలాగే నల్గొండ జిల్లాలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో ఈనెల 21 నుండి 30వరకు బతుకమ్మ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం,బుధవారం ఐసిడిఎస్, వ్యవసాయ,పశుసంవర్ధక, ఉద్యాన, హ్యాండ్లూమ్స్, తదితర శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు. బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదని,ఆడబిడ్డ పండుగ అని,ఈ వారం రోజులపాటు ప్రతి ఇంట్లోని ఆడపిల్లను లక్ష్మీగా పూజించాలని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలతో పాటు,శాస్త్రీయ కోణం దాగి ఉందని,బతుకమ్మ పండుగలో వాడే పసుపు,కుంకుమ,అలాగే బతుకమ్మలను నిమజ్జనం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలందరూ బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు,ఈ సందర్భంగా ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ఠ నిఘా

### ప్రత్యేక బృందాలు ఏర్పాటు

### దసరా సెలవులకు స్వంత గ్రామాలకు వెళ్ళే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మీ కాలనీల్లో సీసీటీవీ కెమెరాలు ఎంతో ముఖ్యం

### అనుమానిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్

నల్గొండ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)

దసరా సెలవులు సందర్భంగా స్వంత గ్రామాలకు,విహార యాత్రలకు వెళ్ళే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ఠ నిఘా ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని అన్నారు. మీ ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకోవడం చాలా ముఖ్యమని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనాల నియంత్రణ జిల్లా ప్రజలు ఈ దిగువ తెలియజేసిన నిబ%శీ%ధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించగలరు మీ విలువైన వస్తువులు బంగారం మరియు నగదు బ్యాంక్ లాకర్ లో బద్రపరచండి. మీ యొక్క ఇంటి డోర్ కి సెంట్రల్ లాకింగ్ వాడండి. దూర ప్రాంతాలకు వెళ్లే పట్టణ మరియు గ్రామంలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలియజేస్తే అక్కడ పోలీస్ వారు నిఘా ఏర్పాటు కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలి. అలాగే మీ సమీప పోలీస్ స్టేషన్ల యొక్క సేవలను మరియు డయల్ 100 ను సద్వినియోగం చేసుకొని దొంగతనాలు నివారణకు సహకరించగలరు అని ఎస్పి తెలిపారు.

# అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**42 శాతం పేరుతో కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తుంది**

**బిజెపి ఎంపీలు ఢిల్లీలో నోరు విప్పరని ఎద్దేవా**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్య గౌడ్ విమర్శ**

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి) :**




రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి మాటలకే పరిమితమయ్యారన్నారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు కు ప్రత్యేక జీవో రాకముందే కొందరు కోర్టుకు వెళ్లారని యాదయ్య గౌడ్ గుర్తు చేశారు. ఇప్పుడు బీసీలకు ఏం చెబుతారని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ కుట్రలో భాగమేనని యాదయ్య ఆరోపించారు. హైదరాబాద్ ఢిల్లీ తిరగడం తప్ప ఢిల్లీలో బీసీల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నించడంలో విఫలమైందన్నారు. బిజెపి ఎంపీలు గల్లీలో మాట్లాడతారు తప్ప ఢిల్లీలో నోరు విప్పరని ఆరోపించారు. కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ బీసీ బిల్లు పై స్పందించడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లపై మోసం చేస్తే బీసీలంతా తిరగబడతారని యాదయ్య గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పదో వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి)**

:కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమని పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని పదో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు భూమి పూజ చేసి మాట్లాడారు.30 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఆచరణలో అమలు చేస్తుందని తెలిపారు.ప్రభుత్వం మంజూరు చేసే ఐదు లక్షల రూపాయలతో సత్వరమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్,దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, జిల్లా నాయకులు పందిరి మల్లేష్ గౌడ్,10వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చింత వెంకన్న, నాయకులు జానకి విల్సన్,వెక్కటి వెంకటరెడ్డి,శేఖర్ రెడ్డి,కనుక వెంకన్న,బొజ్జ సంజయ్,కట్ట నరేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# జీఎస్టీ తగ్గింపు ఫలాలు పేద ప్రజలకు అందాలి

**నేరేడుచర్ల సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి)**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జివిస్టి స్లాబ్ విధానం వల్ల పేద ప్రజలకు న్యాయం జరగటం లేదని తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ ముఖ్యంగా కిరాణం సామాన్లపై ఏమాత్రం రేటు తగ్గలేదని 22వ తేదీకి ముందు ఉన్న విధంగా ఉన్నాయి తప్ప ఏ ఒక్క కిరాణం వస్తువుపై ఒక్క రూపాయి కూడా ధర తగ్గలేదని ఇది ప్రభుత్వానికి చేరాలి గత ఎనిమిది సంవత్సరాలుగా పేద మధ్యతరగతి వర్గాల రక్తాన్ని పీల్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని జీఎస్టీ రేటు తగ్గిస్తే అది మధ్య దళారులకే లాభం చేకూరే విధంగా ఉంది తప్ప సామాన్యులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని ఆయన ఆరోపించారు. జీఎస్టీ వల్ల సామాన్యుడు తాగే టీ దగ్గర నుంచి ఉప్పు దగ్గర నుంచి అన్ని రెట్లు రెట్టింపు అయ్యాయని పది రూపాయలు ఉప్పుప్యాకెట్టు 20 రూపాయలు అయిందని 60 రూపాయలు కందిపప్పు 160 రూపాయలు అయిందని జీఎస్టీ స్లాబు తగ్గినప్పటికీ ఆ రేట్లు అలాగే కొనసాగుతున్నాయని తక్షణమే కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని జీఎస్టీ ఫలాలు పేదవారికి అందే విధంగా జాగ్రత్త వహించాలని ముఖ్యంగా పెట్రోల్ డీజిల్ ని జివిస్టి పరిధిలోకి తేవాలని తద్వారా డీజిల్ పెట్రోల్ కూడా లీటరు 50 రూపాయలకే ప్రజలకు అందుబాటులో ఉంటుందని పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పదవిలోకి తేవాలని అనేక రాష్ట్రాలు కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది శవపేటికలు కూడా జీఎస్టీ విధించిన నికృష్టపు ప్రభుత్వం ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నదని ఇది భారతీయుల దురదృష్టకరమని, భవిష్యత్తులో మంచి రోజులు కూడా వస్తాయని ఈ దౌర్భాగ్యపు ప్రభుత్వాన్ని సాగనంపేందుకు యావద్దేశం తహతహలాడుతుందని ఆయన అన్నారు ఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ అన్నారు



# అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు

**- మూడోరోజు- ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు**

**హాలియా,సెప్టెంబర్24(ప్రజా జ్యోతి)**

హాలియా పట్టణంలో కనకదుర్గ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఫ్రెండ్స్ యూత్ హాలియా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడోరోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అర్చకులు అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా సర్వాంగ సుందరంగా అలంకరించారు.మధ్యాహ్నం కుకడాల చంద్రమౌళి జ్ఞాపకార్థం కుమారుడు సాయి ప్రకాష్ భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నీ ఘనంగా సన్మానించారు.రాత్రి వేళల మండపాల వద్ద భజన కార్యక్రమాలు హరికథ పారాయణం నిర్వహిస్తున్నారు.ఫ్రెండ్స్ యూత్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ తమ దైవభక్తిని చాటు కుంటూ యువతలో దైవభక్తిని నింపుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



# ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం

**నాంపల్లి, సెప్టెంబర్,24(ప్రజా జ్యోతి):**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,రాజేంద్రనగర్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం- రైతుకు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖతో సంయుక్తంగా బుధవారం నాంపల్లి మండలం దామెర క్లస్టర్ నేరళ్ళపల్లి లో విత్తన వరి సాగు చేస్తున్న రైతుల పొలాలను శాస్త్రవేత్త డా. సుకృత్ కుమార్ సందర్శించారు. విత్తన సాగులో రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాంపల్లి సాయికుమార్, రైతులు చంద్రయ్య, సైదులు మరియు అనిల్ గౌడ్ పాల్గొనడం జరిగింది.



# ప్రముఖ వక్త,కవయిత్రి,అవార్డు అందుకున్న భువనగిరి పట్టణవాసి బండారు పుష్పలత

**భువనగిరి,సెప్టెంబర్ 24**




(ప్రజాజ్యోతి)బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,తెలంగాణ సాహిత్య అకాడమీ,ఆధ్వ ర్యంలో,రవీంద్ర, భారతిలో జరిగిన ప్రముఖ,కవులు కవయిత్రు లతో నిర్వహించిన కవి సమ్మేళనం లో మంత్రి జూపల్లి కృష్ణారావు,ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ వాసి ప్రముఖ కవయిత్రి రచయిత్రి,వక్త బండారు,పుష్పలత పాల్గొని వారు రాసిన "బతుకు నిచ్చిన బతుకమ్మ "అనే కవితను ఆలపించారు.ఈ సందర్భంగా తెలంగాణ,రాష్ట్ర ప్రముఖ సీనియర్ కవి,తెలంగాణ తొలి బీసీ,చైర్మన్ బి సి,రాములు పుష్ప రాసిన బతుకమ్మ పాట ప్రేక్షకులందరినీ ఆకట్టుకో వడంతో,వెంటనే తన చేతుల మీదుగా,పుష్ప కు అవార్డును ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకవులు,కళాకారులూ అంతరించి పోతున్న,వేళ ఒక మహిళ అయి ఉండి ఎంతో ధైర్యసహసాలతో ముందుకు వెళ్తూ ఒక మహిళా కవయిత్రి గా సమాజం లో మంచి పేరు తెచ్చుకోవడం, చాలా శుభ పరిణామమని అన్నారు.

# ఇప్పటికీ మహిళలు, చిన్నారుల్లో పోషణలోపం ఉండటం దురదృష్టకరం

## సామాజిక, ఆహారపు అలవాట్ల మార్పుతో పోషకాహార లోప నివారణ

### - ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

### అందరికీ పోషకాహారం'పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 24,( ప్రజాజ్యోతి ):**

పోషణ్ మాస్ (జాతీయ పోషకాహార మాసోత్సవం) సందర్భంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సమాచార సంస్థ (సీబీసీ) ఆధ్వర్యంలో 'అందరికీ పోషకాహారం'పై మిర్యాలగూడ లోని స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన పోషణ అభియాన్ పై నిర్వహిస్తున్న మూడు రోజుల చాయా చిత్ర ప్రదర్శన, అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ బుధవారంప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ శాఖ, స్వయం సహాయ సంఘాల సభ్యులతో పాటు జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. తాజా ఆహార మార్గదర్శకాలు, స్థూల-సూక్ష్మ పోషకాల ప్రాధాన్యం, ఆహారంలో పోషక వివరాలను గుర్తించే విధానం వంటి అంశాలతో కూడిన ఫోటో ప్రదర్శననునిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించిన వివిధ చిత్రాల వివరాలను, సీబీసీ సహాయ సంచాలకులు జీ. కోటేశ్వర రావు దగ్గరుండి ఎమ్మెల్సీ కి వివరించారు. ఎన్ఐఎన్,




ఎఫ్ఎస్ఎస్ఏఐల సమన్వ యంతో కేంద్ర సమాచార సంస్థ కచ్చితమైన సమా చారాన్ని సేకరించి ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించింది.మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 'అందరికీ పోషకాహారం' ఇతివృత్తంపై మొత్తం 40 అంశాలను ప్రదర్శించారు. తెలుగులో ఏర్పాటు చేయడం వల్ల సమాచారం మరింత ఎక్కువ మందికి చేరుతుందంటూ ఎమ్మెల్సీ ప్రశంసించారు. రాష్ట్ర మహిళాభివృద్ధి-శిశుసంక్షేమ శాఖ, న్యూట్రి హబ్ కూడా ఈ కార్యక్రమంలో స్టాళ్లు ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఇప్పటికీ మహిళలు, చిన్నారుల్లో పోషణ లోపంకొనసాగడం విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు.పోషకాహార అంశాలపై అవగాహనతో కూడిన సమాచారాన్ని ప్రజలందరికీచేరవేయడంతో మార్పు రావాలని ఆకాంక్షించారు.పోషకాహారంపై సామాజిక అలవాట్లు, పరివర్తన తేవడమే పోషణ్ అభియాన్ లక్ష్యమని ఆయన అన్నారు. రక్తహీనత నిర్మూలన, విటమిన్లు సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడంపై,కౌమార బాలికలు,గర్భిణులు, బాలింతలపై మరింత శ్రద్ధ పెట్టాలని కోరారు.జిల్లా సంక్షేమ అధికారి కేవీ కృష్ణవేణి మాట్లాడుతూ ఈ నెల17 నుంచి అక్టోబరు 16 వరకు పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'పోషణ్ బీ-పడాయి బీ పథకం' అంగన్వాడీ కేంద్రాలను పోషకాహారం, విద్య






అందించే సమీకృత హబ్ లుగా మారుస్తుందని తెలిపారు. శారీరక, మానసిక వికాసం పెంపొందించి మంచి భవిష్యత్తుఇస్తుందన్నారు. ఆరోగ్యకరమైనసమాజాన్ని రూపొందించేందుకు అందరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ అంశాన్ని సాకారం చేసే దిశగా చేపట్టిన చిరు ప్రయత్నమే ఈ ఫొటో ఎగ్జిబిషన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో మమత, వైద్యాధికారి డాక్టర్ సంజయ్ కుమార్, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ సతీష్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఆరోగ్య బతుకమ్మ పోటీలు :- ఈ కార్యక్రమం సందర్భంగా సీబీసీ ఆరోగ్య బతుకమ్మ, పోషక వంటల పోటీలు నిర్వహించింది. కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించింది. గెలుపొందిన వారికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ బహుమతులు అందచేశారు.అనంతరం ఆరోగ్య బతుకమ్మ లతో ఆట పాటలు నిర్వహించారు.చిరు ధాన్యాల బతుకమ్మ, కూరగాయల బతుకమ్మ, ఆకు కూరల బతుకమ్మ ఆకట్టుకొన్నాయి.



# యువత భక్తి భావమును పెంపొందించుకోవాలి

**వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి**

**రామన్నపేట,సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**





యువత భక్తి భావమును పెంపొందించుకోవాల ని వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మార్కండేయ కాలనీలో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కుటుంబ సభ్యులతో కలిసి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోను కాకుండా భక్తి మార్గమును పెంచుకోవాలని, దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పున్న వెంకటేష్, పిట్ట మహేందర్ రెడ్డి, ఈడం శ్రీనివాస్, మాడూరి ప్రభాకర్ రావు ఎడ్ల మల్లా రెడ్డి, వరికుప్పల భాస్కర్, వరికుప్పల కాశీరం, మండల నర్సింహా, రమేష్ సింగ్, దిక్షిత్ రెడ్డి,దుర్గాదేవి మండప ఉత్సవ కమిటీ అధ్యక్షులు రుద్ర ఉమాపతి, కమిటీ సభ్యులు కొంపెల్లి ఆనంద్, మిరియాల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బదిర విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

**- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**బధిర విద్యార్థులకు 10లక్షల విలువైన స్మార్ట్ ఫోన్ల పంపిణీ**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 24,(ప్రజాజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న బధిర విద్యార్థులకు బుధవారం 10 లక్షల విలువైన స్మార్ట్ ఫోన్ లను ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ పంపిణీ చేశారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సమాచార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగ శాఖ ఆధ్వర్యంలో కళాశాలలో విద్యనేభ్యసిస్తున్న 126 మంది చెవిటి, మూగ (బధిర) విద్యార్థులకు శాంసంగ్ స్మార్ట్ ఫోన్ లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేస్తుందన్నారు. దానిలో భాగంగానే స్మార్ట్ ఫోన్లు అందజేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, వెంకట్ రెడ్డి, బాలయ్య, ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, లెక్చరర్లు డాక్టర్ రామకృష్ణ, స్వామి, డాక్టర్ మధుకర్, బంటు వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వార్డ్ అధికారులకు ఘనంగా వీడ్కోలు




**హాలియా,సెప్టెంబర్24(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీలో వార్డ్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న 9 మందిని ప్రభుత్వం ఇటీవల జిపివోలుగా రెవిన్యూ శాఖలో బదిలీ చేసింది.బదిలీ అయిన 9 మంది వార్డు అధికారులను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వీడ్కోల్ సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చూపిన కృషి నిబద్దతను ప్రశంసించారు.అలాగే రెవిన్యూ శాఖలో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించి ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్,సీనియర్ అసిస్టెంట్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తాటి చెట్లపై ప్రాణాలు పణంగా పెట్టి చెమటను చిందిస్తున్న గీత కార్మికులకు ప్రభుత్వం తక్షణమే రుణాలు - భద్రత చర్యలు కల్పించాలి..

## బొలగని జయరాములు గౌడ్..

ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)

ఆత్మకూర్ మండల కేంద్రంలో పీఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో బుధవారం కల్లుగీత కార్మిక సంఘం మండల ఆరో మహాసభ ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు మాట్లాడుతూ, రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఐదు లక్షల కుటుంబాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం 5000 కోట్ల రూపాయలు కేటాయించి, ప్రతి కుటుంబానికి 2 లక్షల సబ్సిడీ రుణం అందించాలని డిమాండ్ చేశారు.జయరాములు మాట్లాడుతూ కల్లుగీత వృత్తి ప్రమాదకరమైనదని, అయినప్పటికీ కార్మికులు గత్యంతరం లేకుండా ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ వృత్తిని ఆధునీకరించి రక్షణ కల్పిస్తేనే గీత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో గీత కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టలేదని, వారిని ఓటు బ్యాంకులుగా మాత్రమే ఉపయోగించు ుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా అధ్యక్షుడు రాగీర్ కృష్ణయ్య మాట్లాడుతూ, జిల్లాలోని గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు అందించాలని, పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా నిధులు విడుదల చేయాలని, నీరా%-%తాటి ఉత్పత్తుల శిక్షణ కేంద్రం ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కార్మికులకు 4000 రూపాయల పెన్షన్, మోటార్ సైకిళ్లు, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి, అలాగే వైన్ షాపులలో 15%-%25 శాతం వాటా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో స్థానిక మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం, మండల అధ్యక్షుడు రంగ సత్యనారాయణ గౌడ్, గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్తో పాటు వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దాడి చేసి గాయపరిచారు... జైలు నుండి వచ్చి బెదిరిస్తున్నారు

## దుండగులనుండిరక్షణ కల్పించండంటూ వృద్ధురాలు అమ్మలు వేడుకొలు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 24,( ప్రజాజ్యోతి ):**

అక్రమంగా తమ ఇంటిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన దుండగులు జైలు నుంచి బయటకు వచ్చి తిరిగి మా పైన కేసు పెడతావా నీ అంతు చూస్తామంటూ తమ ఇంటి చుట్టూ తిరుగుతూ బెదిరింపులకు గురి చేస్తున్నారంటూ దామరచర్ల మండలం కొత్తపేటతండా కు చెందిన ధనావత్ అమ్ములు అనే వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేస్తుంది. పట్టణంలోని గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన గోడు వెళ్ళబోసుకుంది. కొద్ది రోజుల క్రితం గ్రామంలోని బెల్ట్ షాపు వద్ద మద్యం మత్తులో గ్రామానికి చెందిన ధనావత్ సాయి సిద్దు, నవీన్ లు తన కుమారుడు సుమన్ పై దాడి చేయడంతో వారి గాయాలైన తన కుమారుడు ఊరు బయటికి పారిపోయి తలదాచుకున్నాడని, అనంతరం సదరు వ్యక్తులు మా ఇంటి పైకి వచ్చి ఘర్షణ సంగతి కూడా తెలియని తమపై విచక్షణ రహితంగా దాడి చేయడంతో, తీవ్రంగా గాయపడ్డామని, ఈ విషయంపై వాడపల్లి పోలీసులకు



ఫిర్యాదు చేయడంతో గ్రామంలో విచారించిన పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసిరిమాండ్ చేసినట్లు తెలిపారు.కాగా రెండు రోజుల క్రితం జైలు నుండి బెయిల్ పై బయటికి వచ్చారని, నాటి నుండి తమ ఇంటి చుట్టూ తిరుగుతూ మా పైనే కేసులు పెడతారా మీ అంత చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు వ్యక్తుల నుండి తమ కుటుంబానికి రక్షణ కల్పించాలంటూ కన్నీటి పర్యంతం అయ్యింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలు నాయక్, ధనవత్ ఆనంద్ నాయక్, కృష్ణా నాయక్,ఉష్యా నాయక్, బాలా నాయక్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ర్యాగింగ్కు పాల్పడితే క్రిమినల్ కేసులు

## - చౌటుప్పల్ ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి

## తోటి విద్యార్థులతో స్నేహంగా ఉండాలి

## - విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుబ్బారావు

## ర్యాగింగ్పై ఫిర్యాదుకు హెల్ప్లైన్ నంబర్లు

## - ఎస్సై కె. భాస్కర్ రెడ్డి

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో యాంటీ ర్యాగింగ్పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

విద్యార్థులు తమ తోటి విద్యార్థులపై ర్యాగింగ్కు పాల్పడితే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చౌటుప్పల్ ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్ముఖి విజ్ఞాన్ యూనివర్సిటీలో బుధవారం రోజున యాంటీ ర్యాగింగ్పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్-టీజింగ్కు పాల్పడకూడదని, అలాగే డ్రగ్స్, గంజాయి, సిగరెట్స్, ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యవనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఇక సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని చెప్పారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఉన్నత విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు స్క్వాడ్లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల కోసం ప్రత్యేక పరివేక్షణ వుండాలన్నారు. కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని తెలియజేశారు. అలాగే విజ్ఞాన్ విద్యార్థులు ర్యాగింగ్ అనే విష సంస్కృతికి దూరంగా ఉండాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు చెప్పారు. తోటి విద్యార్థులతో స్నేహంగా మెలగాలని కోరారు. ర్యాగింగ్కు పాల్పడం ద్వారా విద్యార్థి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో వేధింపులకు గురిచేసినా, గాయపరచినా యాంటి ర్యాగింగ్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేస్తే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందన్నారు. ర్యాగింగ్కు పాల్పడితే శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు. విద్యార్థినుల పట్ల గౌరవంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. ఎస్సై కె. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని హితవు పలికారు. ముఖ్యంగా



సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడే విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్కు గురైతే తక్షణమే అధ్యాపకులు లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ క్రైమ్పై సమాచారం అందించేందుకు లేదా ఫిర్యాదు చేసేందుకు 1930 లేదా 100 హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు విజ్ఞాన్స్ యూనివర్సిటీ యాంటీ ర్యాగింగ్ కమిటీ చైర్మన్ డా. వెంకటేశం మారగొని, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి

### పెండింగ్ కేసులు త్వరగా క్లియర్ చేయాలి

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ రామగిరి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**




జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అని ఎస్పి పేర్కొన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక,అడిషనల్ ఎస్పీ రమేష్, డి.సి.ఆర్.బి డీఎస్పీ రవి కుమార్,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ,సి.ఐ లు మరియు ఎస్సై లు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు చేయూతగా లోకకళ్యాణ మేళ

### మున్సిపల్ కమిషనర్ ఏ రమాదేవి



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న లోకకళ్యాణ మేళలో భాగంగా వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ ఏ.రమాదేవి.బుధవారంతెలిపారు.మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .వీధి వ్యాపారులకు పీఎం స్వానిది పథకం కింద మొదటి విడతలో 15 వేల రూపాయలు, రెండో విడతలో 25 వేల రూపాయలు, మూడో విడతలో 50 వేల రూపాయల రుణాలు మంజూరు చేసి, వారి వ్యాపారాల విస్తరణకు తోడ్పడుతున్నామని పేర్కొన్నారు. వ్యాపారుల కుటుంబ సభ్యుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి వారికి వివిధ రకాల బీమా పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. స్ట్రీట్ ఫుడ్ వ్యాపారుల కోసం ఆహార భద్రత, పరిశుభ్రతపై ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు.శుభ్రత, నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ వసంత్ కుమార్, సి ఓ వెంకన్న, పోస్టల్ డిపార్ట్మెంట్ శివాని, సిఎల్ఆర్పి రాణి, డిఇఓ జ్యోతి, టిఎల్ఎఫ్ ఆర్ పి లు ధనమ్మ, అర్చన ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సర్వసభ్య సమావేశానికై ఎమ్మెల్యే కుంభంకు ఆహ్వానం



భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రనికి చెందిన చేనేత నాయకులు బుధవారం రోజున హైదరాబాద్ లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాఈనెల 27న చేనేత సహకార సర్వసభ్య సమావేశానికి రావాలని పిఐసి చైర్మన్ కమిటీ భారత వాసుదేవ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, పిఐసి కమిటీ సభ్యులు సూరపల్లి శ్రీనివాస్, గంజి అంజయ్య, సీతా చక్రపాణి తదితరులు ఉన్నారు.

## పరిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాలు కానుక

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)

మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్ చారి ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా గ్రామ పరిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాలు కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అందేకర్ రామ్లాల్ , ఎండి షాబర్ ఖాన్ , లింగాల సురేష్, అందెల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసపాటి శ్రీరామ్, యూత్ కార్యదర్శి గడ్డం బిట్టు, బంధారపు అఖిల్, బండిగారి సిద్ధు, బందరపు సన్నీ, బందారపు రాకేష్, బొడిగె ఆర్యన్ కార్మికులు పాల్గొన్నారు.



# పోలీసుల అండతో... రాష్ట్రంలో ఆటవిక, అరాచక పాలన

### గిరిజనుణ్ణి విచక్షణ రహితంగా కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

### మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

### బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్పు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 24,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలో పోలీస్ లను అడ్డం పెట్టుకొని రేవంత్ రెడ్డి అరాచక, ఆటవిక పాలన చేస్తుండని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఇటీవల ఓ కేసులో పోలీసులు విచక్షణారహితంగా కొట్టడం తో గాయపడిన దామరచర్ల మండలం కొత్తపేట తండా కు చెందిన ధనావత్ సాయి సిద్దు కుటుంబాన్ని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, నోముల భగత్, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, యువ నేత నల్లమోతు సిద్ధార్థ తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చెప్తే పోలీసులు అక్రమకేసులు పెట్టి, అమాయకులపై దాడులుచేస్తున్నారన్నారు. కొత్తపేటతండా లో యూరియా ధర్నాలో పాల్గొన్నందుకు సాయి సిద్దు అనే గిరిజన యువకుణ్ణి పోలీసులు దారుణంగా, విచక్షణ రహితంగా కొట్టడం హేయమైన చర్య అన్నారు.అసలు దోషులు కాంగ్రెస్ నాయకులన్నారు. హామీలు ఇచ్చి ఎగొట్టారని వాళ్ళను కొట్టాలన్నారు. సాయి సిద్దును కొట్టిన పోలీసులు లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో జిల్లా ఎస్పీ పోలీసులను వెనకేసుకొని వస్తుండని, కరెక్ట్ కాదన్నారు. జిల్లాల లో ఎస్పీలు కూడా కాంగ్రెస్ నాయకుల్లాగా పని చేస్తున్నారని, అమాయకులను కేసుల్లో ఇరికించి కొడుతున్నారని రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందన్నారు. యూరియా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది, ఈ ప్రభుత్వం పై తిరుగుబాటుమొదలైందన్నారు. ఇంత పనికిమా లిన ప్రభుత్వం ఎక్కడ లేదని,ఈ జిల్లా లోనే యూరియా కోసం లైన్లో నిలబడి తోపులాట జరిగి గాయపడి ఓ గిరిజన మహిళ చనిపోయిందని అయినా ప్రభుత్వానికి సిగ్గు లేదన్నారు.కాంగ్రెస్ నాయకులు యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని, మిర్యాలగూడలో యూరియా లారీలను పక్కదారి పట్టిస్తు ఎమ్మెల్యే లే యూరియా దందా చేస్తున్నారని విమర్శించారు.సాయి సిద్దు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.పని చేసుకోలేంతగా విపరీతంగా కొట్టిన పోలీసుల ను సెస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి,చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాలాజీ నాయక్, అంగోతు హాతిరాం నాయక్, కుందూరు వీర కోటిరెడ్డి, బాబయ్య , రవి నాయక్, కుర్ర శ్రీను నాయక్,ధనావత్ ప్రకాష్ నాయక్, శ్రీను నాయక్,లింగా నాయక్,పి సి కె ప్రసాద్,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

### - విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

విద్యార్థులు తమ విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని, సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగిఉండాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్ముఖి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తులతో మంచి సంబంధాలను పెంపొందించుకోవడం, సమాజ శ్రేయస్సు పట్ల బాధ్యతగా వ్యవహరించడం లాంటి వాటిపై విద్యార్థులు దృష్టి సారించాలని చెప్పారు. సమాజం పట్ల బాధ్యత, సేవాభావం, క్రమశిక్షణను అలవర్చుకోవడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. విద్యార్థులు కేవలం కళాశాలలోనే కాక, సమాజంలో కూడా మంచి పౌరులుగా నిలబడేలా ఎన్ఎస్ఎస్ మార్గనిర్దేశనం చేస్తుందని తెలిపారు. ఎన్ఎస్ఎస్లో పాల్గొనే వాలంటీర్లు భవిష్యత్తులో సమాజానికి ఆదర్శప్రాయులుగా మారాలని కోరారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు తమ పాఠ్యాంశాలతోపాటు సమాజ సేవలో పాల్గొనేలా ప్రోత్సహించే కార్యక్రమమే ఎన్ఎస్ఎస్ అని వివరించారు. సమాజ సేవ ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడం దీని లక్ష్యమని చెప్పారు.



# పోలీస్ లకు, యు పి కూలీలకు జరిగిన గొడవ కు పూర్తి బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యం దే

## బిఆర్ఎస్ నాయకులు సతీష్

**పాలక వీడు, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):**

దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో సోమవారం జరిగిన పోలీసులకు వేరే రాష్ట్ర కూలీలకు జరిగిన ఘర్షణకు పూర్తి నిర్లక్ష్యం దక్కన్ ఫ్యాక్టరీ యజమాన్యం దే అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. బుధవారం రోజు దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గరకు వెళ్లి మీడియా ముందు మాట్లాడుతూ యూపీకి చెందిన కూలి ఫ్యాక్టరీ కాలనీ లో ఎలా చనిపోయినాడో కూడా తెలియకుండా రాత్రి రాత్రే యజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా ఆ డెడ్ బాడీకి పోస్టుమార్టం కూడా చేయకుండా ఉత్తర ప్రదేశ్ కి పంపించడం జరిగింది. ఈ సంఘటనపై స్థానికులకు చాలా అనుమానాలు తెలియజేస్తున్నారు అతను చనిపోయిన రోజు రాత్రి పోలీసులకు, ఫ్యాక్టరీ యజమాన్యం ఎటువంటి సమాచారం కూడా ఇవ్వలేదు. ఆ మరుసటి రోజు వేరే రాష్ట్ర కూలీలు ధర్నా చేస్తున్నారని ఫ్యాక్టరీ యజమాన్యం స్థానికంగా ఉన్న పోలీసులకు ఫోన్ చేయడంతో అదేదో చిన్న గొడవ అనుకొని పోలీసులు తక్కువ మంది వెళ్లడంతో అక్కడ పోలీసులకు వేరే రాష్ట్ర కూలీలకు మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరుకుంది, స్థానిక జిల్లా ఎస్పీ కూడా ఫ్యాక్టరీ దగ్గరికి వచ్చి అసలు ఒకరోజు ముందు చనిపోయిన యు పి కూలి గురించి మా




పోలీసులకు ముందస్తు సమాచారం ఎందుకు ఇవ్వలేదని గాని,ఆ డెడ్ బాడీని పోస్ట్ మర్డర్ చేయకుండా వేరే రాష్ట్రానికి ఎలా పంపించారు అని అడగకుండా, ఉన్న తీరును చూస్తే స్థానికుల్లో కొంత అనుమానాలు కలుగుతున్నాయి. పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వనందుకుగాను, పోస్టుమార్టం చేయకుండా శవాన్ని యూపీకి పంపించినందుకు గాను, ఫ్యాక్టరీ యజమాన్యంపై ఆ కాంట్రాక్టర్ పై తక్షణమే జిల్లా ఎస్పీ క్రిమినల్ కేసులను నమోదు చేయాలి. గుట్టుచప్పుడు కాకుండా ఈ లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని దక్కన్ ఫ్యాక్టరీ యజమాన్యం అసలు ఇంతకుముందు ఎంతమంది చనిపోయారు అనే విషయం పై రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీను, కృష్ణ, వినోద్, లచ్చిరాం,హనుమ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కష్టాలను తీర్చి రైతులను ఆదు కోవాలని సబ్ కలెక్టర్ కి సిపిఎం వినతి



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 24,( ప్రజాజ్యోతి )**

: యూరియా కష్టాలు తీర్చి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామానికి చెందినటువంటి రైతాంగం ఇప్పటివరకుపూర్తిస్థాయిలో యూరియా అంధక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామానికి దాదాపు 12 వేల యూరియా బస్తాలు అవసరం ఉండగా ఈరోజు వరకు 3,774 బస్తాలు మాత్రమే గ్రామానికి రావడం జరిగిందన్నారు. దాంతో రైతాంగం ఇతర గ్రామాలు,ఇతర సొసైటీల మీద ఆధారపడి యూరియాతెచ్చుకున్నప్పటికీ ఇప్పటికీ పూర్తిస్థాయిలో రాకపోవడంతో పంటల దిగుబడి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తక్షణమే యూరియా సమస్యను పరిష్కారం చేయడం కోసం వ్యవసాయ అధికారులతో మాట్లాడి కేవలం తడకమళ్ళ గ్రామం ఏ కాకుండా కాకుండా ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఏ ఏ గ్రామంలో కొరత ఉందో వ్యవసాయ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ వ్యవసాయ పంట సీజన్లో సొసైటీలను కేవలం ఉత్సవ విగ్రహాలు గా చేశారని సొసైటీ నుండి రైతులకు యూరియా అందాల్సి ఉన్నప్పటికీ ఆ ప్రయత్నం జరగలేదన్నా రు. వీటి పైన కూడా విచారణ చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, టూ టౌన్ కార్యదర్శి బావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల నాయకులు జిల్లా నగేష్, లక్ష్మీనారాయణ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు సన్మానం



**నాగార్జునసాగర్ సెప్టెంబర్:24(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ లో సీనియర్ పాత్రికే యులుగా పనిచేస్తున్న,మల్లికార్జునరావు,శ్యామ్,అప్పారావు లను, గురువారము,స్థానిక పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో డాక్టర్ కేశవ్ అజ్మీర్,పాత్రికే యులకు షీల్డ్ అందజేసి అభినందించారునిజాలను నిర్భయంగా రాసేవారే నిజమైన పాత్రికేయలని ఆయన కొనియాడారు.

# వరల్డ్ లార్జెస్ట్ గ్రీన్ స్టోరేజ్ స్కీమ్ ద్వారా సహకార సంఘాల గోదాముల నిర్మాణం

**భువనగిరి సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

జిల్లాలో గోదాముల సదుపాయాన్ని పెంచేందుకు జిల్లా



యంత్రాంగం అడుగులు వేస్తోంది. జిల్లాలో గోదాముల సదుపాయం సరిపడినంత లేనందున భవిష్యత్తు అవసరాల దృష్ట్యా గోదాములను నిర్మించనున్నారు."వరల్డ్ లార్జెస్ట్ గ్రీన్ స్టోరేజ్ స్కీమ్" ద్వారా సహకార సంఘములకు ఈ గోదాములను నిర్మించనున్నారు. దీని కొరకు నాబార్డు నుండి ఆర్థిక సహాయం లభించనుంది. జిల్లా లో రైలు రోడ్డు మార్గాలకు దగ్గరగా ఉండి గోదాముల నిర్మాణానికి అనువైన భూమిని కలిగి ఉన్న మూడు సహకార సంఘాలలో వీటిని నిర్మించనున్నారు. వీటి ద్వారా దాదాపుగా 40 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సౌకర్యం జిల్లాలో ఏర్పడి ఉన్నది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు గారి ఆధ్వర్యంలోని డిస్టిక్ కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారని డిసిఓ శ్రీధర్ తెలిపారు.



# అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం అందజేత

**భువనగిరి సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన యస్ కె.అబ్బాస్,యస్ కె.జిలానీ దంపతులు ఇటీవల ఆత్మహత్య చేసుకోగా అనాథలుగా మారిన ముగ్గురు కుమార్తెలను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి భవిష్యత్ లో వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అలాగే అదే గ్రామానికి చెందిన సంగరాజు లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.



# మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నాంపల్లి, సెప్టెంబర్,24(ప్రజా జ్యోతి):మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ ఎదుల్ల సునీత పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూమధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని మరియు నెలల తరబడి పెండింగ్ బిల్లులు చెల్లించక అప్పులు చేసి బడి పిల్లలకు వండి పెట్టడం జరుగుతుంది.ఈనెల 25న జిల్లాలోని దొడ్డి కొమురయ్య భవనంలో మధ్యాహ్న భోజన కార్మికుల మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభకు మండలంలో ఉన్నటువంటి మిడ్ డే మీల్స్ వర్కర్స్ మహాసభను జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా రాబోయే రోజులలో కార్మిక పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రమీల, గాదెపాక నరసమ్మ, సుజాత, మల్లేష్, సైదమ్మ, మాధవి పాల్గొన్నారు.



# మట్టిలో మాణిక్యాలు గిరిజన బిడ్డలు

## అక్కాచెల్లెళ్ళకు ఎంబిబిఎస్, జెఈఈ మెయిన్స్ లో సీటు

**మఠంపల్లి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి**

ఎంబిబిఎస్ సీటు సాధించడం అనేది ఎంతోమందికి ఒక కల, సంవత్సరాల తరబడి కష్టపడి, అంకితభావంతో చదివిన తరువాత ఈ విజయం లభిస్తుంది,కాబట్టి దానితో కలిగే ఆనందం,సంతోషం గర్వం ఎంతో ఎక్కువగా ఉంటాయి. ఇది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి వైద్య వృత్తిలోకి అడుగుపెట్టే ఒక గొప్ప విజయం వివరాల్లోకి వెళితే మఠంపల్లి మండలంలోని ఉమ్మడి భీల్యానాయక్ తండా మాజీ సర్పంచ్ ధరవతు నాగమణి నవీన్ నాయక్ ఇద్దరు కుమార్తెలు తల్లిదండ్రులు ఉన్నత విద్యావంతులు కావడంతో కుమార్తెలు క్రమశిక్షణతో,పట్టుదలతో చదివి ఎంబిబిఎస్, జెఈఈ మెయిన్స్ లో సీటు సాధించారు.పెద్ద కుమార్తె ధరవతు స్పందన



డాక్టర్



కావాలనే లక్ష్యంతో పదవ తరగతిలో 10జిపిఎ కు 10జిపిఎ సాధించి అందరి మన్ననలు పొందారు.ఇంటర్ లో 1000 మార్కులకు గాను 984 సాధించి మరో మారు శభాష్ అనిపించుకున్నారు.అదే విధంగా దేశంలో అత్యంత కఠినమైన నీట్ పరీక్ష లో అర్హత సాధించి ఈ మధ్య వెలువడిన రిజల్ట్స్ లో ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించారు.అదేవిధంగా రెండో కూతురు ధరావత్ అమృత జేఈఈ అడ్వాన్స్, మెయిన్స్ ఫలితాల్లో గిరిజన బిడ్డ మెరుపులు కురిపించింది.ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో టాప్ టెన్ కాలేజీ అయినా జార?ండ్ రాష్ట్రంలోని ధన్ బాద్ ఐఐటీ కళాశాల నందు సిఎస్సి సీటు సాధించారు.ప్రభుత్వ మెడికల్ కాలేజ్,ఐఐటి సాధించిన అక్కాచెల్లెళ్ళు నిరుపేద విద్యార్థులకు తండాలోని విద్యార్థులకు ఆదర్శమని పలువురు ఉద్యోగ సంఘ నాయకులు,లంబాడీ సంఘ నాయకులు ఉపాధ్యాయులు హర్ష వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**వలిగొండ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన ఎర్ర కమలమ్మఅనారోగ్యంతో బుధవారం మృతి చెందగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి మృతురాలి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహా, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు,శ్రీ మత్స్యగిరి



గుట్ట ధర్మకర్త కొడితాల కర్ణాకర్,దామెర అంజయ్య,బుర్ర మల్లేష్, కొప్పుల బాలరాజు,జినుకల మల్లయ్య,లోతుకుంట రాములు,నల్ల రాములు, వెలిమినేటి పెంటయ్య, రెబ్బాస్ నరేష్,జినుకల నారాయణ,నల్ల రామచందర్, కొప్పుల దాసు,ఎండి దస్తగిరి, శివరాత్రి యాదయ్య,బత్తిని నరసింహ,బైకానీ బిక్షం,బద్దం భీమార్జున్ రెడ్డి,జినుకల నరసింహ,ఎర్ర సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతు దస్సి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 24,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని అడవిదేవులపల్లి మండలం,గొనియా తండ గ్రామములో ఇటీవల యూరియా కోసం లైన్లో జరిగిన తోపులాటలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన గిరిజన మహిళా రైతు పాతులోత్ దస్సి కుటుంబాన్నీ ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్,కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్,విజయసింహ రెడ్డి, యువనేత నల్లమోతు సిద్దార్థ లతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క ఎమ్మెల్యే కూడా పోలిస్ జీప్ లేకుండా ఏ గ్రామానికి గాని పోయే పరిస్థితి లేదని, పూర్తిగా విచక్షణ రహితంగా ఉన్నారని, ఏదైనా సమస్య చెబుదామని వెళ్తే ఎవ్వరిని కలవకుండా తిరుగుతున్నారని ఏద్దేవా చేశారు. సోషల్ మీడియా ద్వారా వారి సమస్యలు చెప్తుంటే వారిని కేసులకు గురి చేస్తున్నారని, ఈ కేసులకు నల్లగొండ ప్రజలు కాని, తెలంగాణ ప్రజలు కాని బయపడే వారు కాదని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించ్చారు.ఈ రోజు నల్లగొండ జిల్లా పోలిస్ యంత్రగామంతా కాంగ్రెస్ పార్టి నాయకుల కనుసైగల్లో వారి పార్టీ కార్యకర్తల్లా పనిచేస్తు న్నారు.నేటి వరకు ఎ ఒక్క హామీని కుడా నెరవేర్చకుండా కేవలం మంత్రులు వారి కమిషన్ల లెక్కల వాటాలు పంచుకోవటంలో బిజీగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి ఇంకా బిజీగా ఉన్నారని కమిషన్లు తీసుకొని డిల్లీలో కప్పం చెల్లించే పనిలో ఉన్నారని, అంతకు ముందు కేవలం ఒక్క రాహుల్





గాంధికే వాటా ఉండేదని ,కాని ఇప్పుడు పొద్దున్న దాక ఒకరికి, చీకట్లో బిజెపికి ,మోదికి కప్పం చెల్లించే బిజీలో ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వ పథకాల అమలుపై పలు గ్రామాల్లో మహిళలు వ్యంగ్యంగా మాట్లాడుకుంటున్నారని ప్రభుత్వ తీరుకు ఇది అద్దం పడుతుందన్నారు. నల్లగొండ జిల్లాలోనే ఇంకా చాల సెంటర్లలో యూరియా కోసం మహిళలు లైన్లో ఉన్నారని వారందరికి ఎప్పుడు యూరియ ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో దుర్గంపూడి నారాయణ రెడ్డి,చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్,ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర శ్రీను నాయక్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, ప్రసాద్,కొత్త మరెడ్డి, బండి వెంకటేశ్వర్లు, లింగయ్య, స్వామీ నాయక్, షోయబ్,బైరం గోపి,కేశబోయిన ఏడుకొండలు, పోలు నాగార్జున, గుండా సీతారాములు, లింగా నాయక్, చిన్న నాయక్, ఉన్నారు.

## 36వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫారూక్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):**

ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని 36వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫరూఖ్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డి మార్ట్ వెనుక శ్రీనివాస కాలనీలో సూర్య సేన యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రులు మూడో వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద జటంగి రవి రమణ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.దానాలన్నింటిలో అన్నదానం గొప్పదని అన్నారు.దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మురళి,మహేష్, రాకేష్,సందీప్,నాగేశ్వరరావు,బూర రాములు ,పృథ్వి,నాగయ్య,సతీష్,మహేష్

## విద్యార్థులు సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

### ప్రధానాచార్యులు దాసరి రాజశేఖర్

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**

విద్యార్థులు సేవా దృక్పథాన్ని పెంపొందిం చుకోవాలని ప్రధానాచార్యులు దాసరి రాజశేఖర్ సూచించారు.బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగార్జునసాగర్ నందు నిర్వహించిన జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు చిన్నతనం నుండి సేవా దృక్పథాన్ని పెంపొందించుకొని బావి భారతాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.సాంకేతిక సాంకేతికంగా భారతదేశ ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు.కానీ మంచి కోసం వినియోగించే వినియోగించాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని చెడు పనులకు వినియోగించుకొని ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన వివరించారు. సాంకేతిక రంగంలో అందరికీ





అనుభవాలు లేకపోవడం వల్ల కొద్దిపాటి సాంకేతిక పరిజ్ఞానం వల్ల ప్రజలు డబ్బులు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం పతాకాన్ని ప్రధానాచార్యులు దాసరి రాజశేఖర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు చింతపల్లి వెంకట య్య, ప్రసన్నలక్ష్మి ,అధ్యాపకులు సతీష్ చంద్ర, గోపా లకృష్ణ ,సైదమ్మ , ఉపేంద్ర చారి,జనార్ధన్,శంకర్ రవీందర్ నాయక్,అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం జిల్లా ఉత్తమ ప్రధానాచార్యులుగా ఎంపికైన రాజశేఖర్ ని విద్యార్థులు,అధ్యాపకులు,సిబ్బంది ఘనంగా సన్మానించారు.



# అన్నపూర్ణాదేవి గా పూజలందుకున్న అమ్మవారు





## కుర్ర చైతన్య ఆధ్వర్యంలో మహా అన్నదానం



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 24,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలో శ్రీ సిద్ధి వినాయక దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దివంగత బిఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు జ్ఞాపకార్థం వారి సతీమణి మాజీ కౌన్సిలర్ కుర్ర చైతన్య ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ ,మాజీ కౌన్సిలర్ సాదినేని స్రవంతి శ్రీనివాస్, నల్లగంతుల నాగభూషణం,వెంకన్న , కమిటీ అధ్యక్షుడు, రామ్ యూత్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# సాగర్ జలాశయానికి కృష్ణమ్మ పరవళ్ళు

**ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల**

**జలాశయం నీటిమట్టం 586.70 అడుగులు**

**రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో 3,67,061 క్యూసెక్కులు**



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది,బుధవారం సాయంత్రానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 3,67,061 క్యూసెక్కుల నీరు సాగర్ ప్రాజెక్టుకు వచ్చి చేరుతుంది,సాగర్ ప్రాజెక్టు అధికారులు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసి 3,20,494 క్యూసెక్కుల నీరు,విడుదల చేస్తున్నారు,ఇందులో 8 గేట్లు ఐదు అడుగులు,18 పది అడుగుల ఎత్తు విడుదల చేశారు,జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం586.70 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 303.9495,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,019,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 2,765,క్యూసెక్కులు,జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,683, క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 18,00,క్యూసెక్కులు,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీరు దిగుబకు విడుదలవుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో పూర్తిస్థాయిలో 3,67,061,క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.



# ప్రజల్లో చైతన్యానికే పోలీస్ ప్రజా భరోసా.. సీఐ చరమంద రాజు



**మఠంపల్లి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి**

ప్రజలను చైతన్యం చేయడమే పోలీస్ ప్రజా భరోసా లక్ష్యమని హుజూర్నగర్ సిఐ చరమందరాజు తెలిపారు. బుధవారం రాత్రి మఠంపల్లి మండల పరిధిలోని పెదవీడు గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సామాజిక అంశాలు,చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రజల సహకారం లేకుండా పోలీస్, న్యాయ వ్యవస్థ పటిష్టంగా పని చేయడం సాధ్యపడదన్నారు. ప్రజలంతా చట్టాన్ని గౌరవిస్తూ, అన్యాయాన్ని సహించకుండా ముందుకు వస్తే పోలీస్ శాఖ మేమున్నామంటూ భరోసా ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి.బాబు, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కనకదుర్గ కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ.. బూర్గు లక్ష్మయ్య

**నల్గొండ సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి)**

నల్లగొండ పట్టణ కేంద్రంలోని కనకదుర్గ కాలనీలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.మహిళలు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను అలంకరించారు. మహిళలు సంప్రదాయమైన దుస్తులను ధరించిన చిన్నారులు తమ తోటి మిత్రులతో కలిసి బతుకమ్మ పాటలను పాడుతూ



నృత్యం చేశారు.వేడుకల అనంతరం బతుకమ్మలను కాలనీ సమీపంలోని చెరువులో వదిలారు.ఈ సందర్భంగా కనకదుర్గ కాలనీవాసులు బూర్గు లక్ష్మయ్య మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు.బతుకమ్మ పండుగ గొప్పతనం,ప్రాధాన్యత విద్యార్థులకు తెలిసేలా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇడుకుల్ల సుజాత, ధనలక్ష్మి, అనురాధ ,సరిత, అనూష, జ్యోతి ,కల్పన ,రాజ్యలక్ష్మి, నీలవేణి ,జ్యోతి ,చంద్రకళ, పరమేశ్వరి, అరుణ, నవ్య తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

**నల్గొండ ఇంచార్జి డిఎస్పి రవి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**డీజే లకు అనుమతులు లేవు**

**నల్గొండ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, నల్లగొండ ఇన్చార్జి డిఎస్పి రవి సూచనల మేరకు నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని దుర్గామాత మండప నిర్వహకులతో పోలీస్ స్టేషన్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి రవి మాట్లాడుతూ..దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, మండపాల వద్ద రాత్రిపూట ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిర్వాహకులు మండపంలో ఉండాలని సూచించారు. అదేవిధంగా మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద ఏర్పాటుచేసిన మైకులు ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా పెట్టకూడదని, పోలీసు వారు సూచనలు పెరిగా పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో నల్గొండ ఇన్చార్జి డిఎస్పి రవి,నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఎస్సై సతీష్, ఏఎస్ఐ వెంకట్ యాదవ్ మరియు సిబ్బంది, దుర్గామాత మండపల నిర్వహకులు పాల్గొన్నారు.






# పేద ప్రజలకు వరంగా మారిన ఇందిరమ్మ ఇండ్లు

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ ఇండ్లు పేదల పాలిట వరమని పెన్ పహాడ్ మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గాజుల మొల్కాపురం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు. తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి. వారు మాట్లాడారు. పది సంవత్సరాల బీ ఆర్ఎస్ పాలనలో ఇండ్లు. రేషన్ కార్డులు. ఇవ్వకపోవడంతో నిరుపేదల కుటుంబాలు చాలా ఇబ్బందుల్లో పడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇవన్నీ ఇవ్వడంతో నిరుపేద కుటుంబ సభ్యులు ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డుల లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వీట్లు పంచుకొని ఆనందోత్సవాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డి, సమ్మక్క సారలమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ నాతాల వెంకటరామిరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్. బొల్లికొండ వీరస్వామి ఎస్.కె జాన్మియా ,బండి మసుధన్ రెడ్డి, బండి శ్రీ రామ్ రెడ్డి,ఎస్.కె ఇమామ్ పాషా, వెంకన్న, శోభన్ బాబు, సైదులు, లింగయ్య, హౌసింగ్ ఏఈ, నాగరాజు,గ్రామ కార్యదర్శి అనిల్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



**పెన్ పహాడ్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం అంగన్ వాడి సెంటర్లలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ హనీపా మాట్లాడుతూ,గర్భిణీలకు తల్లులకు..పిల్లలకు.ఇవ్వాల్సిన పోషక అహారముపై అవగాహన కల్పించారు. చిన్నారుల బరువు ప్రాముఖ్యతను వివరించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి1, 2.సెంటర్ల టీచర్లు,యల్క లక్ష్మి.గొబ్బి మంగ, ఆయమ్మ లు తల్లులు. గర్భిణీ మహిళలు. కిశోర బాల బాలికలు పాల్గొన్నారు.

## శివాలయం నిర్మాణానికి రెండు లక్షలు రూపాయలు విరాళం

**పెన్ పహాడ్ (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని లింగాల గ్రామంలో నూతన శివాలయం నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ఇదే గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దొంగరి గోపి ఐదులక్షల రూపాయలు విరాళాన్ని ప్రకటించాడు. బుధవారం రోజున ఆలయ పురోహితుడు శ్రీ ఇరువంటి సత్యనారాయణ శర్మ.శివాలయం కమిటీ చైర్మన్ రిటైర్డ్ ఏ ఎస్ ఐ . దాచేపల్లి సుధాకర్ లకు రెండు లక్షల రూపాయలు అందజేసినట్లు వారు తెలిపారు. మిగతా మూడు లక్షల రూపాయలు నెలలోపు ఆలయ కమిటీకి అందజేస్తానని దొంగరి గోపి ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు.. జూకూరు గాంధీ.దొంగరి రత్నమాల.దొంగరి మనేందర్. నల్లపు శ్రీనివాస్. మజ్జిగపు నర్సిరెడ్డి. మల్లెపల్లి దుర్గారెడ్డి. దాచేపల్లి అరవిందు. కేశిరెడ్డి కోటిరెడ్డి. రంగారెడ్డి. దొంగరి గోవర్ధన్. బొల్లం నాగరాజు. గార్లపాటి వెంకటరెడ్డి. పాల్గొన్నారు.



# బాధ్యత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**

**మునుగోడు, సెప్టెంబర్, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండలం కేంద్రంలోని ఊకోండి గ్రామానికి చెందిన మేడి యాదగిరి కొద్దిరోజుల క్రితం మరణించడం జరిగింది అదేవిధంగా మరో వ్యక్తి పోగుల సుభాష్ కూడా రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకొని బాధిత కుటుంబాలకు 20.000వేల రూపాయల పంపడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్,ఎంపీపీ మేడి నాగలక్ష్మి, యాదయ్య, నిర్మల, స్వామి, బొమ్మ గోని స్వామి, మాధగోని దేవలోకం, బొడ్డుపల్లి సత్తయ్య బోయపల్లి శంకర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



# బైక్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

**దామరచర్ల, సెప్టెంబర్ 24,( ప్రజాజ్యోతి ):**

దామచర్ల మండలం వీరభద్రపురం శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ ఢీకొట్టడం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఏఎస్సై కోడిరెక్క జోజి తెలిపిన వివరాల ప్రకారం సుమారు 55- 60 సంవత్సరాల వయసుగల వ్యక్తి అద్దంకి నార్కట్పల్లి రహదారి దాటుతుండగా వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నీలం రంగు లుంగీ, నల్ల చారలు ఉన్న చొక్కా ధరించి ఉన్నాడు. ఆచూకీ తెలిసినవారు వాడపల్లి పోలీసులకు సమాచారం అందజేయాలని ఏ ఎసై జోజి కోరారు.



# నిమజ్జనానికి నోచుకోని బతుకమ్మలు..

**బుద్ధవనంలో బతుకమ్మకు అవమానం..**

నాగార్జున సాగర్, :నందికొండ మున్సిపాలిటీ లో మంగళవారం నాడు బుద్ధ వనం లో జరిగిన తెలంగాణ ఆడబిడ్డల అతిపెద్ద పండుగైన బతుకమ్మ వేడుకలపై బుద్ధవనం అధికారులు అంతులేని నిర్లక్ష్యం చూపారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల నిమజ్జనానికి బతుకమ్మలు నోచుకోలేదు దీనితో బతుకమ్మలను నిమజ్జనం చేసే సంప్రదాయంపై నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి.మంగళవారం సాయంత్రం బుద్ద వనంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు బుద్ద వనం ముఖ్య అధికారులు ఎవరూ హాజరు కాకపోవడం దీనితో స్థానికులు బతుకమ్మ సంబరాలు ఎవరికి వారు నిర్వహించుకుని వెను తిరగండం జరిగింది. మంగళవారం బుద్ధ వనం అధికారుల గైర్హాజరీతోనామ మాత్రంగా జరిగిన బతుకమ్మ సంబరాలు వెలవెల పోవడమే కాకుండా వాటికి సంబంధించిన నిమజ్జన కార్యక్రమాలు కూడా నిర్వహించకపోవడం , పలు విమర్శలకు తావిస్తోంది. బతుకమ్మ సంబరాలు అయిన వెంటనే వాటిని నిమజ్జనం చేసే బాధ్యత నిర్వాహక అధికారులు తీసుకుంటారు కానీ వారు ఎవరు హాజరు కాకపోవ టంతో వాటిని పట్టించుకునే వారు లేక ఎక్కడి బతుకమ్మలను అక్కడే వదిలేసి వెళ్లిపోయారు

# నిజాయితీ చాటుకున్న పెట్రోల్ బంకు సిబ్బంది



**హాలియా,సెప్టెంబర్24(ప్రజా జ్యోతి) :**

ఒక వినియోగదారుడు హాలియా పట్టణంలోని మిరియాలగూడ రోడ్డులో గల ఇండియన్ ఆయిల్ బంకు కు పెట్రోల్ కోసం వచ్చి బంకులో రూ. రెండు లక్షలు విలువజేసే బంగారు నగలు వెండి గల బ్యాగును మరచిపోవడంతో బంకులో పనిచేసే సిబ్బందికి లభించడంతో ఆ బ్యాగును వినియోగదారుడు కి అందజేసి నిజాయితీని చాటుకున్నారు.ఈ నెల 22 న పెద్దవూర మండలం పరిధిలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవిటి బ్రహ్మాచారి ద్విచక్ర వాహనంపై పెట్రోల్ బంకులోకి వచ్చి పెట్రోల్ పోయించుకున్న అనంతరం బంకు లో గల గాలి మిషన్ లో గాలి చెక్ చేసుకునే సందర్భంలో వాహనంపై ఉన్న బ్యాగును ప్రక్కన పెట్టి వెళ్లి పోయాడు.అది గమనించిన సిబ్బంది బ్యాగును మేనేజర్ లింగయ్య కు అప్పగించగా వారు బ్యాగులో ఉన్న వివరాల ఆధారంగా బ్రహ్మాచారి అని గుర్తించి విషయం స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందజేసి బుధవారం ఎఎస్ఐ యాదయ్య సమక్షంలో రూ.2 లక్షల విలువచేసే బంగారం వెండి నగలు గల బ్యాగును పోగొట్టుకున్న వ్యక్తికి అందజేశాడు.దీంతో బ్రహ్మాచారి దొరకదనుకున్న బ్యాగు లభించడంతో సంతోషించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.నిజాయితీ చాటుకున్న బంకు మేనేజర్ లింగయ్య సిబ్బందిని పోలీసులు పుర ప్రముఖులు ఈ సందర్భంగా అభినందించారు.వారి వెంట మండల చిన లింగయ్య,రాంబాబు తదితరులు ఉన్నారు.

# మాయ లేడీలు... ఆశ చూపి కోటిన్నర కొట్టేశారు...!

**నకిలీ పెళ్లిళ్లు చేసి, తక్కువ ధరకు ఫ్లాట్లు ఇప్పిస్తామంటూ**

**రెండు తెలుగు రాష్ట్రాల్లో బురిడీ కొట్టిస్తున్న తల్లి కూతుళ్లు**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 24,( ప్రజాజ్యోతి ): మాయమాటలతో, రికార్డింగ్ డాన్సర్లను ఎరగవేసి నకిలీ పెళ్లిళ్లతో, తక్కువ రేట్లకి ఫ్లాట్లిప్పిస్తామంటూ మాయమాటలతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను బురిడీ కొట్టించి సుమారు కోటిన్నర దండుకున్న తల్లికూతుళ్ళైన మాయలేడీలను అరెస్టు చేసినట్లు బుధవారం రూరల్ సిఐ పిఎన్ డి ప్రసాద్ తెలిపారు. విజయవాడ పట్టణంలోని అజిత్ సింగ్ నగర్, వాంబే కాలనీకి చెందిన పసుపులేటి సుమప్రియ 2021 లో మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ కు చెందిన నెక్కంటి సురేష్ ను వివాహం చేసుకుంది. చుట్టుపక్కల చెందిన పలువురితో చనువుగా వ్యవహరిస్తూ తాను వ్యాపారం చేస్తున్నానని, అధిక వడ్డీ ఆశ చూపి, పెళ్లి సంబంధాలు కుదురుస్తానంటూ సుమారు 85 లక్షల రూపాయలు వసూలు చేసి డబ్బులు చెల్లించకుండా ముఖం చాటేసింది. అనంతరం తల్లి పసుపులేటి విజయలక్ష్మితో కలిసి విజయవాడ లో తక్కువ ధరకు ఫ్లాట్లు ఇప్పిస్తానంటూ కొందరిని, మరికొందరికి వివాహ సంబంధాలు కుదురుస్తామంటూ రికార్డింగ్ డాన్సర్లను చూపించి పెళ్లిళ్లు చేసి నెల తిరగకుండానే వారు పారిపోగా, సెటిల్మెంట్లు చేస్తామంటూ భారీగా డబ్బులు గుంజినట్లు ఏపీలో పలు కేసులు సదరు కిలాడీలేడీల మీద నమోదయినట్లు తెలిపారు. కాగా మిర్యాలగూడ కు చెందిన పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో సదరు మహిళలను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద సొమ్ము రికవరీ చేసేందుకు చట్ట ప్రకారం స్థిరాస్తులను స్వాధీన పరచుకోవటం కోసం ఉన్నతాధికారులకు నివేదిక అందించినట్లు తెలిపారు.

# బతుకమ్మ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం

## జిల్లాలోని అన్ని పర్యాటక కేంద్రాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**

బతుకమ్మ సంబరాలలో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు అని కలెక్టర్ అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ



ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తుంది ఈ నిర్వహణలో భాగంగా,జిల్లాలలోని ఆయా పర్యాటక ప్రాంతాలలో ఒక రోజు బతుకమ్మను ప్రత్యేకంగా నిర్వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం



ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం నాగార్జునసాగర్ బుద్ధవనంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది,అలాగే నల్గొండ జిల్లాలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో ఈనెల 21 నుండి 30వరకు బతుకమ్మ ఉత్సవాలను అత్యంత వైభవంగా



నిర్వహిస్తున్నాం,బుధవారం ఐసిడిఎస్, వ్యవసాయ,పశు సంవర్ధక,ఉద్యాన,హ్యాండ్లూమ్స్,తదితర శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు.బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదని,ఆడబిడ్డ పండుగ అని,ఈ వారం రోజులపాటు ప్రతి ఇంట్లోని ఆడపిల్లను లక్ష్మిగా పూజించాలని అన్నారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలతో పాటు,శాస్త్రీయ కోణం దాగి ఉందని,బతుకమ్మ పండుగలో వాడే పసుపు,కుంకుమ,అలాగే బతుకమ్మలను నిమజ్జనం చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ప్రజలందరూ బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు,ఈ








సందర్భంగా ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు,నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

